తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
17 జనవరి 2026
పేజీలు : 8
Follow :

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

○ 4.59 కోట్లతో పలు అభివృద్ధి పనులు ○ ఐటీఐ కళాశాలలో 1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు
○ పట్టణంలో వెలుగులు నింపేలా సెంట్రల్ లైటింగ్లు ○ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి,జనవరి 16(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టంలోని ఐటీఐ కళాశాల మైదానంలో వాకర్ సౌకర్యార్థం రూ. 91 లక్షలతో, ఐటీఐ కళాశాలలో రూ. 1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్, అలాగే రూ. 39 లక్తలతో పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి సీసీ రోడ్డు, డ్రైనేజీ లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనంతరం రూ. 29 లక్షలతో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో వెయిటింగ్ హాల్ మరియు టాయిలెట్స్ నూతన నిర్మాణాలకు శంకుస్థాపన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి మరియు తెనుగువాడలో 1.50 కోట్ల తో నూతన సెంటర్ లైటింగ్ ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి 15,15,17 వార్డుల్లో 54 మంది



లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లిలో మిగతా 11లో

## నేడు మున్సిపల్ వార్డుల
# మహిళా రిజర్వేషన్ల ఖరారు

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ లో డ్రా

జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి




**నిజామాబాద్ బ్యూరో, జనవరి 16 జనంసాక్షి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు భీంగల్, ఆర్మూర్, బోధన్ మున్సిపాలిటీల వార్డులకు మహిళా రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17న (శనివారం) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ డ్రా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 10లో

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన




వార్తా లోపలి పేజీలో

## ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి
## పనులకు వినియోగిస్తాం



వార్తా లోపలి పేజీలో

### కరీంనగర్లో వినూత్నంగా
## బస్తిబాట కార్యక్రమానికి శ్రీకారం



వార్తా లోపలి పేజీలో

## బీబీజీ సంక్రాంతి సంబరాలు

### లక్కీడ్రాలో ఉచిత ప్లాట్ పంపిణీ
### కొత్త కొనుగోలుదారులకు భారీ ఆఫర్లు

**కరీంనగర్, జనవరి 16 జనంసాక్షి :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారులకు అదిరిపోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్లో భాగంగా బుధవారం భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించింది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన శ్రీ వి. కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బెవర్లీ హిల్స్ కాజాలో 30 లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్ను ఉచితంగా అందజేశారు. మిగతా 99 ప్లాట్ యజమానులకు రూ. 10,000 గిఫ్ట్ కూపన్లు బహుమతిగా లభించడం ఆశ్చర్యకరమైన సంతృప్తినిచ్చింది.

**కొత్త ఆఫర్: ఉచిత రిజిస్ట్రేషన్, స్మార్ట్ టీవీ**

వినియోగదారుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి, బీబీజీ మేనేజ్మెంట్ మరిన్ని పండుగ ఆఫర్లను





ప్రకటించింది.

కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్: ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం లేకుండా సంస్థే భరిస్తుంది నిర్ణీత గడువులోగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయనున్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బీబీజీ లక్ష్యమని" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే మక్కా..

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోడకుంట కళావతి (రజిత) భర్త గత కొద్ది కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు, ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మానవీయతతో వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బోడకుంట కళావతి (రజిత) భర్తను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్సపై పూర్తి వివరాలు తెలుసుకుంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను ధైర్యపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, కష్టకాలంలో అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాజ్ 



ఠాకూర్ భరోసా ఇచ్చారు. అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఒక బాధ్యతగల నాయకుడిగా ప్రజల సమస్యలను, వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మానవీయతను ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

## జమ్మికుంట పోలింగ్ స్టేషన్స్ ఫైనల్ పబ్లికేషన్ పూర్తి

**మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, జనవరి 16 (జనంసాక్షి):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ పోలింగ్ స్టేషన్ లను ఫైనల్ పబ్లికేషన్ చేసి జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత



**వీణవంక జనవరి 16 (జనంసాక్షి):** వీణవంక సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని వల్భాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. వల్బపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో మొత్తం 46 మంది మహిళలు పాల్గొనగా సంక్రాంతి పండుగ ప్రతిభింబించేలా అందంగా ముగ్గులు వేసి గెలుపొందిన మొదటి బహుమతి మారముళ్ళ మహాలక్ష్మీ,రెండవ బహుమతి నలుబాల తేజస్వీ,మూడవ బహుమతి మారముళ్ళ రాజేశ్వరీ బహుమతులు పొందినట్లు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మిగతా 43 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకులు జీడి వెంకటస్వామి వద్దేపల్లి రాజగోపాల్, నలుబాల రాజేశ్,జీడి దేవేందర్,మారముళ్ళ అనిల్ కుమార్, మారముళ్ళ ప్రభు,రమేష్,శేఖర్, మారముళ్ళ సురేష్,బుర్ర రాజేష్,తోపాటు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మ్యాదరవేణి రామాంజనేయులు ఆధ్వర్యంలో

**సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు**

**కథలాపూర్, జనవరి 15(జనంసాక్షి):** సంక్రాంత్రి పండగ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న వనితల్లో ప్రథమ, ద్వితీయు, తృతీయ బహుమతులతో పాటు ముగ్గులు వేసిన ఆడపడుచులందరికీ కూడా ఈరోజు గ్రామపంచాయతీ వేదిక వద్ద బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. మొన్నటి ముగ్గుల పోటీలను మరియు నేటి బహుమతులు ప్రధానం చేసే వేడుకను భారీ విజయవంతం చేసిన ముఖ్యంగా మన సిరికొండ ఆడ పడుచు లకు ,గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,అందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలుపటకు సంతోషిస్తున్నాము. ప్రథమ విజేత: లిఓలవేణి రమాదేవిలి (ఒకే ప్రతిమలో రైతు మరియు జవాన్) ద్వితీయ విజేత: లిరొడ్డ సుప్రియలి (మత సామరస్యత)మరియు మహిళలు పాలుగొనడం జరిగింది.



# జర్నలిస్టుల అరెస్ట్ అప్రజాస్వామికం

- అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- హుజురాబాద్ ప్రెస్ క్లబ్ పక్షాన డిమాండ్

**హుజురాబాద్, జనవరి 15 (జనంసాక్షి) :** అర్ధరాత్రి వేళ సీనియర్ జర్నలిస్టులను (ఎన్ టీవి) అక్రమంగా అరెస్టు చేయడాన్ని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ (ఐజెయు) తీవ్రంగా ఖండించింది. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి లు ప్రభుత్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ లు సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ, మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా అరెస్టు చేసేటప్పుడు కనీస నిబంధనలు పాటించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. 41ఏసిఆర్ పిసి చట్టం ప్రకారం ముందస్తు నోటీసులు ఇచ్చి విచారణకు సహకరించాలని కోరాలే తప్ప, ముందస్తు సమాచారం లేకుండా దొంగల మాదిరిగా అర్ధరాత్రి ఇళ్లపై పడి



అరెస్టు చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. ఈ సంఘటన ముమ్మాటికి మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడి. సమాజంలోని లోపాలను ఎత్తిచూపే జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సింది పోయి, వేధించడం ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు నిదర్శనం" అని వారు ధ్వజమెత్తారు. సీనియర్ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే కొట్టివేసి, వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని, అరెస్టు చేసిన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకుంటే, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పనులు చేపిస్తున్న సర్పంచ్

**ముస్తాబాద్ జనవరి 16 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం చిన్న చికోడ్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ స్వయంభూ వ్యక్త లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాలు ఈ నెల 17,నుండి 19, వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచి దగ్గరుండి పనులు చేపట్టారు ఈ సందర్భంగా 17 జనవరి శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారి ఉత్సవాలకు పూజారంభం, 11 గంటలకు విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు, పంచామృత అభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు జరుగనున్నాయి. అదే రోజు కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు. 18 జనవరి ఆదివారం ఉదయం స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పూజలు, సాయంత్రం 6 గంటలకు మహా అభిషేకం, రాత్రి 8 గంటలకు స్వామివారి నగర వీధి ప్రదర్శన, రాత్రి 2 గంటలకు గిరి ప్రదక్షిణ (బండ తిరుగుడు) కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. 19 జనవరి సోమవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి రథోత్సవం ఘనంగా జరగనుంది. ఈ రథోత్సవానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించనున్నారు. ఈ మూడు రోజుల మహోత్సవాలకు సంబంధించి గ్రామ యువత, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్,



ప్రసాద వితరణ, పారిశుధ్య ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే స్వామివారి ఉత్సవాల సందర్భంగా అన్నదానం, పానక సేవ, మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రుల కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాల కోసంసంప్రదించవలసిన నెంబర్: 9000352903 అని పేర్కొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**ముత్తారం జనవరి 16 (జనంసాక్షి) :** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆటల వల్ల శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయి ఇవి కండరాల బలం గుండె ఆరోగ్యం మెరుగైన రక్త ప్రసరణను అందిస్తూ ఒత్తిడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే బృంద కృషితో కూడిన ఆటలు యువకుల్లో నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీష్, వార్డుసభ్యులు శ్రీశైలం యాదవ్, రాజేందర్, రమేష్,శేఖర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే



**గోదావరిఖని, (జనంసాక్షి):** రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ కోదండ రామాలయంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వాముల సంకల్ప దీక్షకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి యాత్ర సుఖ సాంత్వనలతో, విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఓల్డ్ అంబేద్కర్ నగర్ కు చెందిన చిప్పకుర్తి నర్సయ్య తల్లి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, బిఎన్ చారి, వార్డ్ సభ్యులు మేరుగు కుమార్, పచ్చునూరి రాజుకుమార్‌లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు

# తీసుకునే అధికారం లేదు




○కాంగ్రెస్ పార్టీలోకి రావాలనుకునే వారికి పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తారు..

○పార్టీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి..

○కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 16 (జనంసాక్షి) :** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ శుక్రవారం రోజు డిసిసి కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ...అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ద్వారా నియమితులైన నేను నేడు కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులుగా గత కొన్ని రోజులుగా నగరంలో చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాలపై స్పందించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీలో నియమ నిబంధనలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదన్నారు. కరీంనగర్ పట్టణంలో గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న కొన్ని సంఘటనలు నా దృష్టికి వచ్చినాయి వాటిని ఈ పత్రిక విలేకరుల సమావేశం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీలోకి ఎవరైనా రావాలనుకుంటే వారిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తాము వారిని స్వాగతిస్తామని తెలిపారు. పార్టీలోకి రావాలనుకునే వారికి పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తారని కాంగ్రెస్ పార్టీ ఆలోచన, నిర్ణయాలు అధిష్టానం అనుమతితో ఏ కార్యక్రమమైనా నిర్వహించడం జరుగుతుందన్నారు. టికెట్లు కేటాయింపుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఈ కరీంనగర్ నగరపాలక సంస్థకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బీఫాంలో టికెట్లకు విషయం సంబంధించి పెద్దలు ఒక కమిటీ వేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర మంత్రుల అనుమతితో ఎమ్మెల్యేలు, పెద్ద నాయకులతో కమిటీ ఏర్పాటు చేసి సర్వే ప్రకారంగా వచ్చిన పేర్లను పరిశీలించి కుల, మత గెలుపు ప్రాతిపదికన అన్నిటిని పరిగణలోకి తీసుకొని టికెట్లు నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఎవరైనా టికెట్లు ఇస్తాము, టికెట్ మీకే వస్తుంది, టికెట్ మీకు కన్ఫర్మ్ అయింది అని ప్రకటనలు చేస్తే వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని, కాంగ్రెస్ పార్టీలో టికెట్లు కేటాయింపు గురించి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ ప్రారంభించలేదని, గెలుపు గుర్రాలను ప్రకటించే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వాన్ని సమావేశపరిచి వారితో సమన్వయం చేసుకొని రాష్ట్రం , జిల్లా నాయకత్వం ఆదేశానుసారం ముఖ్య నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ టికెట్లు ప్రకటించడం జరుగుతుందని, దీనికి విరుద్ధంగా ఎవరైనా టికెట్ మీకే వచ్చిందని, మీకు బిఫామ్ వస్తుందని ప్రకటిస్తే దాన్ని ఎవరూ నమ్మవద్దు, పార్టీ అధ్యక్షులు పార్టీ కండువా కప్పి స్వాగతించినప్పుడే వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినట్లుగా భావించవలసి ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ మన అందరిదీ, రాబోయే రోజుల్లో బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలంటే అందరూ సమిష్టిగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీకి పని చేయవలసి ఉంటుందని తెలియజేస్తున్నాని ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా గాని, పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా గాని, ధర్నాలు రాస్తారోకోలు చేసినట్లయితే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యల కింద కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. కొత్తగా పార్టీలోకి రావాలనుకునే వారిని ఏ విధంగా ఆహ్వానించాలని, ఎవరు గెలుస్తారు అనే విషయాలకు సంబంధించి త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బోనాల శ్రీనివాస్, అహ్మద్ అలీ, మునిగంటి అనిల్, కుర్ర పోచయ్య, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ఇమ్రాన్, రోళ్ళ సతీష్, జ్యోతి రెడ్డి, కొట్టే ప్రభాకర్, వీర దేవేందర్, కొండ హరీష్, తోట అంజయ్య, దీకొండశేఖర్, పెంట శేఖర్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో వినూత్నంగా బస్తిబాట కార్యక్రమానికి శ్రీకారం

○కాంగ్రెస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం .. ○కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టండి.. ○కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు.. ○కాంగ్రెస్ నాయకులతో కలిసి 30 డివిజన్ ప్రజలతో మమేకం..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 16 (జనంసాక్షి) :** కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన అనంతరం కరీంనగర్‌కు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నగరాన్ని ఖతర్నాక్‌గా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే లక్ష్యంతో శుక్రవారం రాత్రి వెలిచాల రాజేందర్ రావు 'బస్తిబాట' పేరిట కాంగ్రెస్ నేతలతో కలిసి వినూత్న కార్యక్రమానికి స్వీకారం చుట్టారు. నగరంలోని30 డివిజన్ లో కాంగ్రెస్ నాయకుడు కళ్ళేపల్లి బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ ప్రజలతో రాజేందర్రావు మమేకమయ్యారు. ఇంటింటా తిరుగుతూ మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్ వంటి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సమస్యలు నోట్ చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా వరదలా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని కరీంనగర్ ను అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మరి ఏ పార్టీతోను అభివృద్ధి సాధ్యం కాదని కరీంనగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా కల్పించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పట్టణ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో నగరాభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణలో ఎలాంటి లోటు ఉండదని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే కరీంనగర్ రూపురేఖలే మారుతాయని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ,



ప్రతి డివిజన్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికాబద్ధంగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. బస్తిబాట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లెపల్లి బాలరాజు, గండి రాజేశ్వర్, ఎండి సలీం, బట్టు వరప్రసాద్, గండి శ్యామ్, గండి గణేష్, కాసారపు కిరణ్ కుమార్ సలీం, డివిజన్ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

### గోదావరిఖని-2 టౌన్ సీఐ ప్రసాద్‌రావు



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 16 (జనంసాక్షి) :** ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి గోదావరిఖని-2 టౌన్ సీఐ ప్రసాద్‌రావు ప్రజలకు సూచించారు. శుక్రవారం స్థానిక సీఈఆర్ క్లబ్ సమీపంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్య స్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన అరైవ్-ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు కాలని సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని వివరించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ సిపి పై రాజకీయ ఒత్తిడి తగదు

### ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, జనవరి 16 (జనంసాక్షి) :** కరీంనగర్ సిపి పై రాజకీయ ఒత్తిడి తగదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ప్రజామిత్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఒక సబ్ ఇన్స్పెక్టర్ పై కరీంనగర్ సిపి కి ఫిర్యాదు రావడం వలన ఆ ఎస్సై ను డిపార్ట్మెంట్ కు అటాచ్ చేసి వేకెన్సీ రిజర్వులో పెట్టడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయమై ఒక ఎమ్మెల్యే సీపీ పై ఒత్తడి తీసుకురావడం తదుపరి ఒక మంత్రితో ఒత్తిడి తీసుకురావడం వలన సి.పి. ఇట్టి విషయంలో లోతుగా దర్యాప్తు జరిపించి ఇట్టి ఎస్సైని సస్పెండ్ చేయడం, ఇది అన్ని పత్రికల్లో ప్రధాన శీర్షికల్లో రావడం జరిగిందన్నారు. జనరల్ గా పోలీస్ డిపార్ట్మెంట్ లో, రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో ఏదైనా కిందిస్థాయి అధికారిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు, సిపి, కలెక్టర్ లు కిందిస్థాయి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పుడే ఆ డిపార్ట్ మెంట్ కు సంబంధించిన అధికారులు క్రమశిక్షణతో పని చేయడం జరుగుతుందని, లేనియెడల కలెక్టర్, పోలీస్ కమిషనర్ ల వ్యవస్థ కూలిపోవడం జరుగుతుందని, అప్పుడు అది ప్రభుత్వం మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఇట్టి చర్యలు ప్రతి పక్ష పార్టీలకు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తు చూపడానికి ఆయుధం ఇచ్చినట్లు అవుతుందని, ఇది ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకతకు దారితీస్తుందన్నారు. కనుక ప్రభుత్వంలో ఉన్నవారు ఇట్టి విషయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ తెలిపారు.



## గుండంపల్లి మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్

**మల్లాపూర్, జనవరి16 (జనంసాక్షి)** గుండంపల్లి గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం మార్కెట్ ను సర్పంచ్ దవ్వుల పద్మ నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇకనుండి ప్రతి శుక్రవారం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద అంగడి నిర్వహించడం జరుగుతుంది. ఈ వారసంతలో కూరగాయలు, పండ్లు, బట్టలు,నిత్యవసర సరకులు అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. కావున గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాలకు వినియోగించు కోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య, ఉప సర్పంచ్ గంగాధర్, వార్డ్ సభ్యులు రమేష్,శ్రీను,వి డి సి సభ్యులు, గున్నాల విజయ్, జక్కుల అనిల్,గుయ్య శ్రీశైల మల్లేష్, చాకలి నరేష్, ఇట్టేడి సాగర్, మామిడి రవి, కొండయ్య,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 12వ అవార్డు తీసుకున్న సామాజిక కార్యకర్త



**ఎల్లారెడ్డిపేట, జనవరి 16, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త దుంపేన రమేష్ స్ఫూర్తి ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకున్నారు. వరంగల్ ప్రెస్ క్లబ్‌లో స్వామివివేకనంద, సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డును రమేష్ అందుకున్నారు. పర్యవరణ రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు అభినందిస్తూ ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని రమేష్ తెలిపారు. పర్యవరణ ప్రేమికుడు దుంపేన రమేష్ 2011 నుండి మొక్కలు పంపిణి చేస్తున్నారు. నిరంతరంగా ఇప్పటి వరకు మొక్కల పంపిణి కొనసాగిస్తున్నారు. అందురు మొక్కలు నాటాలని కాలుష్య నివారణకు కృషి చేయాలని రమేష్ అందరిని కోరుకుంటున్నారు.

## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయపద్రం చేయండి..

**ఎల్లారెడ్డిపేట, జనవరి 16, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సిపిఐ తెలంగాణ సాయుధ పోరాటంలో పిలుపునిచ్చినటువంటి కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి, ముగ్దం మైయినోద్దీన్, రావి నారాయణరెడ్డి, సింగిరెడ్డి భూపతిరెడ్డి, కర్రోల్ల నర్సయ్య అనేకమంది తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులు అయ్యారన్నారు. జమీందారు దేశముఖులకు వ్యతిరేకంగా దొడ్డ కొమురయ్య , చాకలి ఐలమ్మ ఎంతో మంది కామ్రేడ్స్ అమరులైయ్యారని సిపిఐ కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్ అన్నారు. ఖమ్మంలో జరగబోయే వంద సంవత్సరాల సిపిఐ ముగింపు సభ 5లక్షల మందితో ఈ నెల 18న నిర్వహించడం జరగుతుందని, ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హజరవుతున్నారన్నారు. ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, ఉపాధి హామిని తుంగలోకి తొక్కే ప్రయత్నం చేస్తురన్నారు. అదేవిధంగా అనేకమంది కార్మికులు, కర్షకులు, పోరాడి తీసుకొచ్చేటువంటి చట్టాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని కాబట్టి అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొలన్నారు. ఈ దేశ సంపదనంతా అంబానీ, అదాని చేతులకు కట్టపెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని కాబట్టి దీనిని మనం వ్యతిరేకిస్తూ ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని జయపద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, నరేష్, లక్ష్మి, నరసవ్వ, దేవలక్ష్మి, రోజా, కవిత, కీర్తన, మౌనిక, మహేశ్వరి, రేఖ, దావా నరసవ్వ, బాలలక్ష్మిలు పాల్గొన్నారు.







## నిందితుడు అరెస్ట్ ...కేసు నమోదు

### ఖని టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 16 (జనంసాక్షి) :** గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో ఓసీపీ-3 ఓల్డ్ బేస్‌వర్క్‌షాప్‌లో ఇద్దరు దొంగలు స్క్రాప్ దొంగతానికి వెళ్లగా అక్కడ రెండవ బదిలీ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డు పోత రాజేష్ పై గొడవపడి అతని ద్విచక్రవాహనం డూమ్‌లైట్ పగులగొట్టారని ఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు తెలిపారు. దీంతో రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు చేసినట్లు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తుండగా పెంచికల్‌పేట్‌లో మేకల లక్ష్మణ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఒకరు పరారీలో వున్నట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### - ఎస్సై అశోక్ రెడ్డి. మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై అశోక్ రెడ్డి

**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని హెల్మెట్ తో పాటు వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, పార్కింగ్ అనుకూలమైన స్థలంలో చేయాలని, సెల్ఫోన్ మాట్లాడుకుంటూ మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని, వాహనదారులు తప్పకుండా తమ వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హనుమంతరావు, పోలీస్ సిబ్బంది రాజు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న లేబర్ ఇన్సూరెన్స్ ను మున్సిపల్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు.






## డి 83 ఎస్సారెస్పీ ఉప కెనాల్ లో పూడికపోయిన చెత్త తొలగింపు

### ○ పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ పల్లె
### ○ మాధవి నారాయణ యాదవ్

**పెద్దపల్లి,జనవరి 16(జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పల్లె మాధవి - నారాయణ యాదవ్ రైతుల సహకారంతో (ఎస్ ఆర్ ఎస్ పి) డి 83 ఉప కెనాల్ లో పూడిక పోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వేసంగి పంట సాగుకు నీరు నిరంతరం చేరెందుకు ఉపయోగపడేందుకు కెనాల్ ను రైతుల సహకారంతో చుట్టూ పేరుకుపోయిన చెట్లను తొలగించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రవళిక,కారోబార్ శంకరయ్య, రైతులు చింతల కొమురయ్య, చింతల నారాయణ,పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే బస్సుల మైదానాన్ని పరిశీలించిన (టిజిఎస్ఆర్‌టిసి)అధికారులు



**పెద్దపల్లి,జనవరి 16(జనంసాక్షి) :** పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలోని డిపో మైదానంలో శుక్రవారం టి జి ఎస్ ఆర్ టి సి అధికారులు ఈనెల 25 నుండి ఫిబ్రవరి 1 వరకు సమ్మక్క సారలమ్మ జాతర కు బస్సులు నడిపేందుకు మైదాన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర కు వెళ్లే భక్తుల కొరకు జగిత్యాల డిపో నుండి 95 బస్సులు, కోరుట్ల నుండి 44 బస్సులు, సిరిసిల్ల నుండి 36 బస్సులు నడపనున్నట్లు తెలిపారు.రెండు మూడు రోజుల్లో అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం రాజు, డిప్యూటీఆర్ ఎం (0) భూపతి రెడ్డి, డిప్యూటీ ఆర్ ఎం మెకానికల్ మల్లేష్,ఇన్చార్జి జగిత్యాల్ డిపో మేనేజర్ కల్పన (, ఈఈఈ) సివిల్ ఆంజనేయులు, గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం, పెద్ద పెల్లి బస్టాండ్ స్టేషన్ మేనేజర్ రాంగోపాల్ రెడ్డి, సిబ్బంది, రామన్న, సెక్యూరిటీ అక్షయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో నీటి సౌకర్యాన్ని కల్పించిన నీలయ్య

**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** అంతిమ సంస్కారాల సమయంలో నీటి కోసం అనేక కష్టాలు పడుతున్న ప్రజల ఇబ్బందులను చూసి స్మశాన వాటికలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వలస నీలయ్య మున్సిపల్ పరిధిలోని పూసాల స్మశాన వాటికలో గత కొంతకాలంగా నీటి వసతి లేకపోవడంతో పక్కనే ఉన్న ప్రముఖ విద్యాసంస్థ అధినేత



సహకారంతో దహన, కనన సంస్కారాలలో ప్రజలు ఆ నీరును వాడుకొని స్నానమాచరించే వారు. అనేక సందర్భాలలో ఇబ్బందులు ఎదురుకోవడాన్ని చూసి పూసాలకు చెందిన స్థానిక వ్యాపారవేత్త నీలయ్య తన సొంత ఖర్చులతో నూతన బోర్, మోటార్ తో సహ ఏర్పరిచి నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.తమ తల్లిదండ్రులు (వలస కాంతమ్మ వీరేశము) ల జ్ఞాపకార్థము, వలస స్వరూప నీలయ్య దాదాపు 3 లక్షల రూపాయల ఖర్చుతో స్మశానవాటికలో నీటి సరఫరా తో పాటు వాటర్ ట్యాంక్ నిర్మాణము, ప్లాట్ఫారం నిర్మాణం, మహిళలు స్నానం గదులు, మగవారు స్నానం గదుల నిర్మాణం చేపట్టి త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పురం ప్రేమ్ చందర్ రావు, పిట్టల వెంకటేశం లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన సర్పంచ్ గడ్డం రమాదేవి

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన క్రీడాకారులు..



**చిగురుమామిడి జనవరి 16(జనంసాక్షి):** రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు యువత అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో పంపిణీ చేసిన క్రికెట్ కిట్టును ఓగులాపూర్ గ్రామంలోని యువ క్రీడాకారులకు ఆ గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంగ్రా అనిల్ కుమార్ శుక్రవారం అందజేశారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్న మంత్రి లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఫోన్లతో కుస్తీ పడకుండా క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు. తమకు క్రికెట్ కిట్టును అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్రీడాకారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్,బద్దం టింకు,నాయకులు బద్దం నారాయణరెడ్డి,బద్దం అనంతరెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దపల్లి రాము,తాటి పెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ



**మల్లాపూర్, జనవరి16 (జనంసాక్షి)** కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు గ్రామ నుంచి అనేక జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, యువ నాయకులు పాల్గొని క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. యువత శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవడానికి ఇటువంటి టోర్నమెంట్‌లు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రిషి జట్టు విజయం సాధించి మొదటి బహుమతిని అందుకుంది. రెండో బహుమతిని అన్వర్ జట్టు కైవసం చేసుకుంది. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. టోర్నమెంట్ విజయవంతంగా ముగియడంతో గ్రామంలో క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి, ఉపసర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీధర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం సుధాకర్, వార్డు మెంబర్ బద్దం రాంచందర్ రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# జైతాపూర్ గ్రామ అభివృద్ధికి నడుం బిగించిన యువత

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ 20 వేలు విరాళం




**ఎడపల్లి, జనవరి 16 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవా సంస్థ అభివృద్ధి బాట చేపట్టింది. స్థానిక సర్పంచ్ రాజు గౌడ్ ఈ స్వచ్ఛంద సేవ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి సేవ సంస్థ ఎంతో దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ప్రణీత్, వాసు, సంతోష్, చైతన్య యువకులు ముందుకు వచ్చి సుమారు 20వేల రూపాయలను పోగుచేసి (జమచేసి) 20వేల రూపాయల నగదును సర్పంచ్ రాజు గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు గౌడ్ మాట్లాడుతూ, యువత గ్రామ అభివృద్ధికి చేయూత నివ్వడం అభినందనీయం అన్నారు వారు ఇచ్చిన నగాదులతో ప్రాథమిక పాఠశా లలో కిటికీల, తలుపుల మరమ్మత్తు లకు ఉపయోగిస్తామ న్నారు. అలాగే గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్న జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పరిష్కరించు కునేందుకు యువత, స్థానిక ప్రజాప్రతి నిధులందరం తోపాటు గ్రామ పెద్దలు యువకులు తమ వంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. యువతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామంలో కోతుల బెడద, కుక్కల బెడతాను నివారిం చేందుకు గ్రామ పెద్దల సహకారం తప్పక అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భార్గవ్ వార్డు సభ్యులు కిష్టాపురం రవి, చిలుమల రాజు, సాయికుమార్, బిక్కిని విజయ్, గ్రామపంచాయతీ కార్యదర్శి తోట సుభాష్, కారోబార్ రహిమత్, గ్రామ పెద్దలు మధు గౌడ్, మోహన్ రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



**ఎల్లారెడ్డిపేట, జనవరి 16, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తారు రోడ్ల ప్యాచ్ వర్క్‌ల రిపేర్లకు 55లక్షల 43 వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందని శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వర్షాకాలంలో 17 గ్రామాలకు సంబంధించిన తారు రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందన్నారు. కిషన్‌దాస్‌పేట నుండి కోరుట్లపేట వరకు లక్ష రూపాయలు, కిషన్ దాస్‌పేట నుండి శ్రీ రామకోటి కోరుట్లపేట వరకు 3 లక్షల 10వేలు, వెంకటాపూర్ నుండి పోతిరెడ్డిపల్లే వరకు 6లక్షలు, పిడబ్ల్యుజి రోడ్డు నుండి అక్కపల్లి వరకు 4లక్షలు, పోతిరెడ్డిపల్లే నుండి ధర్మారం వరకు 7లక్షలు, పిడబ్ల్యుసి రోడ్డు నుండి పదిర వరకు 1లక్ష 50వేలు, పిడబ్ల్యుజి రోడ్డు నుండి వయా పెద్దమ్మ వరకు లక్ష రూపాయలు,అక్కపల్లి శివలింగాలపల్లే వరకు 4లక్షల 50వేలు, తిమ్మాపూర్ వరకు 2లక్షల 50వేలు, బాకుర్‌పల్లే నుండి సేవాలాల్ తండా వరకు లక్ష రూపాయలు, పిడబ్ల్యుజి రోడ్డు బండలింగంపల్లి వయా పెద్దమ్మ టెంపుల్ వరకు లక్ష రూపాయలు, కోరుట్లపేట నుండి సింగారం వరకు 5లక్షల 30వేలు, ఎల్లారెడ్డిపేట నుండి వయా కిషన్‌దాస్‌పేటకు లక్ష 50వేల రూపాయలు, ఎల్లారెడ్డిపేట నుండి వయా పెట్రోల్ బంక్ మీదుగా కోరుట్లపేటకు 3లక్షల 10వేలు, బండలింగంపల్లి నుండి నారాయణపూర్ వయా మానేరు బ్రిడ్జి 7లక్షల 40వేలు మంజూరయ్యాయని అన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, నాయకులు శనిగరం బాలరాజు, గుర్రాల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

బోధన్, జనవరి 16 ( జనంసాక్షి ) :
సాలురా మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందించారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, కష్టకాలంలో మమ్మల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి, శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారులు పెద్దలు సుదర్శన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్న రవి, మండల పార్టీ సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్ సార్, అల్లే రమేష్, ఖాజాపూర్ అశోక్, సాలూర గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య రవి, ఉప సర్పంచ్ సురేష్, సీనియర్ నాయకులు శివ కాంత్, వీరేష్, ఎన్ ఎస్ యు ఐ ఛిద్రపు అనిల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆలయ నిర్మాణం కోసం చొప్పదండి ఎమ్మెల్యేకు వినతి



**ఎల్లారెడ్డిపేట, జనవరి 16, (జనంసాక్షి) :** చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం తన స్వగ్రామం ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి రావడంతో శుక్రవారం ఆయనను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు బిట్కూరి నవీనాచారి, బిట్కూరి గోపాల్ ఆచారిలు స్వగృహంలో వేదమంత్రాలతో ఆశీర్వదించి ఆలయ నిర్మాణం కోసం వినతి సమర్పించారు. అర్చకులతో వెళ్లిన ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజుయాదవ్, ఆలయ అర్చకుల ద్వారా శ్రీవేణుగోపాల స్వామి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే సత్యంతో మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీకమాసంలో జరిగే శ్రీ వేణుగోపాల్ స్వామి రథోత్సవ వేడుకల రోజున పాత కోరుట్లపేట వేణుగోపాల స్వామి గోవిందా అంటేనే రథం కదులుతుందని కోరుట్లపేటకు, ఎల్లారెడ్డిపేటకు శ్రీ వేణుగోపాల స్వామికి చాల అనుబంధం ఉందని సత్యంకు వివరించారు. దీంతో వెంటనే ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి ఒకసారి ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణంపై దృష్టి సారించాలని ఇది తను పుట్టి పెరిగిన మండలంలో ఉందని వెంటనే ఆలయాన్ని సందర్శించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే సత్యం ఆదేశించారు.



## రాష్ట్ర ధూప దీప నైవేద్య అధ్యక్షునిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు

### బిజిల్లా అధ్యక్షుడు పార్థసారథి శర్మ

**గంభీరావుపేట జనవరి 16 ( జనంసాక్షి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని శుక్రవారం రామాలయంలో జరిగిన సమావేశంలో గంభీరావుపేట మండల ధూప దీప నైవేద్య అర్చక జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, మండల ఉపాధ్యక్షుడు మురళి చారి పాల్గొని. పలు అర్చకులు మాట్లాడుతూ,దౌలతాబాద్ వాసుదేవ శర్మ పై వ్యాఖ్యలు చేసిన నిట్టూరి సతీష్ శర్మ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, రాష్ట్ర అధ్యక్షునిపై ఇష్టానుసారం మాట్లాడడం సరికాదని ముందు తను నిర్వహిస్తున్న దేవాలయాలను సక్రమంగా నిర్వహిస్తూ అర్చకులతో సమైక్యంగా ఉండాలని లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు పై చేసిన ఆరోపణలు మీ వద్ద ఆధారాలు ఉంటే నిరూపించుకోవాలని లేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి విద్యాసాగర్, వేణులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో 9వ వార్డు ముగ్గుల పోటీలు..



**గంభీరావుపేట జనవరి 15 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని తొమ్మిదో వాడలోని సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం రోజు ఉదయాన్నే ముగ్గుల పోటీలు మే కార్తి శ్రీనివాస్ రేఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు, ఈ పోటీల్లో మొదటి బహుమతి గండ్యడపు లత, రెండో బహుమతి, బచ్చలి శ్రీలత, మూడో బహుమతి చిట్టెంపల్లి రేఖ, అందుకున్నారు, శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తొమ్మిదో వాడ సభ్యులు, మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్టులను పంపిణీ చేసిన అమ్మనగుర్తి సర్పంచ్ రమేష్

**సైదాపూర్, జనవరి 16 (జనం సాక్షి)**
అమ్మనగుర్తి గ్రామంలో యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ కదిరె రమేష్ క్రికెట్ కిట్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించాలని . గ్రామీణ స్థాయి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లంకదాసరి కార్తీక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే సురేష్, వార్డు సభ్యులు, పోతర వేణి మధుకర్, గోనెల రాజు,నాయకులు,మరియు యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రికెట్ కిట్ అందజేసినందుకు యువకులు. సర్పంచ్కు కృతజ్ఞతలు . తెలియజేశారు



## బిఎంఎస్ లో చేరికలు

### ఆహ్వానం పలికిన సత్తయ్య..



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలి. రామగుండం ఏరియా.ఎ, జీడికే.2 ఏ గని కార్మికులు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ లో చేరిన వారికి కండువాలతో ఆహ్వానం పలికిన అనంతరం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మికులు చైతన్యం కావాలని, హక్కుల పరిరక్షణ, దేశ ప్రగతి సాధించడమే బిఎంఎస్ లక్ష్యముగా పనిచేస్తుందని తెలిపినారు.తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రి బ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, టిఎస్పిసిసి తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ, సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో రావలసిన 50 వేల కోట్ల రూపాయలను చెల్లించుటకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని పరిశ్రమ పరిరక్షణ కోసం సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న సకల కార్మికులు భారీగా ఉద్యమం చేపట్టే విధంగా ఉంటుందని తెలిపారు.దేశంలో బలమైన అత్యధిక సభ్యత్వం కలిగిన జాతీయ భావాలు కలిగిన మొదటి ప్రాధాన్యత సంఘముగా కార్మికుల సంక్షేమం సామాజిక భద్రత, విద్య వైద్యం కోసం నూతన బొగ్గు గనుల సాధన ద్వారా సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులను చైతన్య పరుస్తూ పనిచేస్తుందని తెలిపినారు.ఏఐటియుసి యూనియన్ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ లోకి రామగుండం ఏరియా.ఎ, జీడికే.2 ఏ కార్మికులు చేరారు.రొంటాల నరేష్ జనరల్ అసిస్టెంట్,భూక్య చంద్రశేఖర్, జనరల్ అసిస్టెంట్,కోలాహల శ్రావణ్ కుమార్, కునవేని కిరణ్ జనరల్ అసిస్టెంట్ తదితరులు బి ఎం ఎస్ లో కలిశారు.ఈ సమావేశం కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న సంగాని సాంబయ్య జాయింట్ సెక్రెటరీ, మేడ రామ్మూర్తి ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పిట్ కార్యదర్శులు తాళ్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, పెంచాల వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, కుమ్మరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్ నుండి పోత్గుల్ కు చేరుకున్న మృతి చెందిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

**ముస్తాబాద్ జనవరి 16( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు పిట్ల దేవరాజ్ (52) బహ్రెయిన్లో హఠాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. జీవనోపాధి కోసం గత కొన్ని సంవత్సరాలు గా బహ్రెయిన్లోని ఒక కంపెనీలో పనిచేస్తున్న దేవరాజ్, 08-01-2026న అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం కంపెనీ యాజమాన్యం కుటుంబ సభ్యులకు తెలియజేసింది.సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహ్రెయిన్ ఎంబసీ అధికారులు, సంబంధిత కంపెనీ యాజమాన్యంతో సంప్రదించి మృతదేహాన్ని భారతదేశానికి తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నారు. వారి కృషి ఫలితంగా దేవరాజ్ మృతదేహాన్ని శుక్రవారం రోజున భారత్కు తీసుకురావడం జరిగింది. ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పోతుగల్ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ కోల కృష్ణ,ఎన్ఆర్ఐ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ ,వార్డు సభ్యులు అనిత శ్రీనివాస్ తదితరులు ముఖ్య పాత్ర పోషించారు. అదేవిధంగా హైదరాబాద్ ఎన్ఆర్ఐ అధికారి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన పోతుగల్ వరకు ఉచిత అంబులెన్సు ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ఎన్ఆర్ఐ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, ఇలాంటి విషాద ఘటనల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని నాయకులు తెలిపారు.పిట్ల దేవరాజ్ మృతిపై గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులకు గ్రామస్తులు సంతాపం తెలిపారు.



## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

### టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన సర్పంచ్ సంపత్ రెడ్డి



**చిగురుమామిడి జనవరి16 (జనంసాక్షి):** క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతా యని లంబాడి పల్లె సర్పంచ్ కాటన్ సంపత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిగురు మామిడి మండల కేంద్రానికి చెందిన రెడ్డి ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు మల్లారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ గత మూడు రోజులపాటు ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని ఓడిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దని అన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,స్పాన్సర్ పోటు మల్లారెడ్డిలు బహుమతులను అందజేసి అభినందించారు.టోర్నమెంట్ కు సహకరించిన పోటు మల్లారెడ్డిని, సర్పంచ్ సంపత్ రెడ్డిని క్రీడాకారులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్,టోర్నమెంట్ ఆర్గనైజర్లు బండారుపల్లి రమేష్,నాయకపు రవితేజ, నాయకులు పింగిలి సంపత్ రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,హనుమాన్ల రాజిరెడ్డి,బండారుపల్లి రాజు,మంద నాగరాజు,పెద్ద ఎత్తున యువత,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో తగు న్యాయం చేయండి

○ కిందిస్థాయి పోలీస్ అధికారులు కేసులను మీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు..

○ సిపిని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు..



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం, పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రధానంగా పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు అరెస్టుల విషయంలో కిందిస్థాయి పోలీసు అధికారులు అతి ఉత్సాహంతో నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు రామగుండం పోలీస్ కమిషనర్,ను, కలిసి వినతిపత్రం అందజేశారు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి జిల్లాలో అనేక మండలాలలో పెద్దపెల్లి గోదావరిఖని , 8 ఇంక్లైన్ కాలనీ,సుల్తానాబాద్, లాంటి ప్రధాన పోలీస్ స్టేషన్ ల పరిధిలో, ఇతర కులాల వారు ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషించి కొట్టిన తిట్టిన, ఆయా స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని కాలయాపన చేస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, జ దృష్టికి తీసుకువచ్చారు ఎస్సీ ఎస్టీలు తమకు న్యాయం చేయాలని ఆయా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తే మూడు నాలుగు రోజుల తర్వాత కేసు ఫైల్ చేస్తూ, ఎవరిపై అయితే ఫిర్యాదు చేశారో కులం పేరుతో తిట్టి కొట్టి దూషించిన వారికి కొంతమంది పోలీసు అధికారులు బాధించే వారికి అండగా ఉంటూ, వారి తోటి పోలీసులే కౌంటర్ కేసులు వేయిస్తున్నారని, సీపీకి వివరించారు, పెద్దపల్లి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, సీపీకి విజ్ఞప్తి చేశారు చట్ట ప్రకారం, బాధితులకు న్యాయం జరగాలని, బాధించే వారి పట్ల పోలీసు అధికారులు చూపిస్తున్న ఉదాసీనతపై చర్యలు తీసుకోవాలని కోరారు,, రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య, కాలేశ్వరం జోన్ అధ్యక్షులు, బచ్చలి రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, అరికిల్ల రామలక్ష్మి, బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కనకం గణేష్, దళిత నాయకులు విష్ణు తదితరులు ఉన్నారు.

# నేడే నూతనసర్పంచ్‌లకు పరిచయ సభ

**ఎం.పీ.డి.ఓ కార్యాలయంలో**



**ముస్తాబాద్ జనవరి 16( జనంసాక్షి)** ముస్తాబాద్ మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు పరిచయం కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక పరిచయ సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ పరిచయ సభను జనవరి 17, ఉదయం 11:30 గంటలకు ముస్తాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల పరిషత్ కర్యాలయంలో నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో లచ్చులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ప్రభుత్వ పథకాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించనున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ పరిచయ సభకు మండలంలోని నూతన సర్పంచ్‌లు అందరూ తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని ముస్తాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి లచ్చులు కోరారు.

# ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తాం

## రుద్రంగిలో ఎం.ఆర్.సీ భవనం ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

❑ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ❑ హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రుద్రంగి జనవరి 16 (జనంసాక్షి)** రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.రుద్రంగి మండల కేంద్రంలో సర్వ శిక్ష నిధులు రూ. 48. 60 లక్షల నిధులతో మండల రిసోర్స్ భవనం (ఎంఆర్సీ) శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంబించారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో 21 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రుద్రంగిలో పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల కోరిక మేరకు క్రీడల కోసం మైదానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని యువత, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి, ఉపాధి పొందేందుకు శిక్షణ అందించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం రూ.42 కోట్లు మంజూరు చేసిందని, టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడుతామని తెలిపారు. టాటా కంపెనీ సహకారం, బాగస్వామ్యంతో దీనిలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో గోదాం నిర్మాణానికి స్థలం గుర్తిసున్నామని, దాని పనులు ప్రారంబిస్తామని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో రుద్రంగి రెండో అతి పెద్ద గ్రామమని తెలిపారు. విశాలమైన రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కలికోట-సూరమ్మ ప్రాజెక్టు నిర్వాసితులకు త్వరలో పరిహారం పంపిణి చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని, కబ్జాలో ఉన్న భూమి లేని అర్హులైన నిరుపేదల భూములు తీసుకోమని స్పష్టం చేసారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నియోజకవర్గానికి త్వరలోనే సాగు నీటిని విడుదల చేయిస్తానని తెలిపారు. 132/33 సబ్ స్టేషన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. 5 కోట్ల పై చిలుకు నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఇందిర చౌక్ నుంచి కుక్కుల గండి వరకు రూ. 4 కోట్ల 57 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, రుద్రంగి నుంచి దసరా నాయక్ తండా అప్రోచ్ సీసీ రోడ్డు హై లెవల్ బ్రిడ్జి 2 కోట్లు 50 లక్షలతో రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని వివరించారు. 50 ఏళ్లుగా రుద్రంగి గ్రామస్థులు ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి కి 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి 30 పడుకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని తెలిపారు. రుద్రంగి నుండి రామకృష్ణ పూర్ పల్లెకు వెళ్ళాలంటే ఎన్నో కష్టాలు పడేవారని, తాను గెలిచిన 6 నెలల్లో రూ.62 లక్షలతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేశానని పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు 1 కోటి 50 లక్షల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, రుద్రంగి గ్రామంలో ప్రధాన రహదారి పై ఇరువైపులా 2 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని, నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. రైతులు అంగీకరిస్తే వారికి నష్ట పరిహారం చెల్లించి అచ్చయ్య కుంట లో ,నగరాం చెరువును నీటితో నింపుతామని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,వేములవాడ ఆర్డీఓ రాదాభాయి,డీఈఓ వినోద్ కుమార్,టీజీ ఈడబ్ల్యూ ఐడీసీఈఈ అశోక్ కుమార్,డీఈ సత్యనారాయణ,తహసిల్దార్ రజిని, ఎంపీడీఓ నటరాజ్ ప్రజా ప్తినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సమ్మక్క సారలమ్మ దేవాలయానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 16( జనంసాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఈ నెల 28 వ తేదీ నుండి ప్రారంభం కానున్న సమ్మక్క , సారలమ్మ జాతర మహోత్సవ కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారంగా మండల కేంద్రానికి చెందిన పర్స తిరుపతి,పర్స నితీష్, రంజాన్ కనకరాజు,విట్లపురం అజయ్ 5000 రూపాయలను గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి గారి చేతుల మీదుగా జాతర నిర్వాహకులు పుల్లూరి శ్రీనివాస్ కి అందజేయటం జరిగినది.

### సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన వర్షిత..

**అభినంధించిన గ్రామ సర్పంచ్**



**ముత్తారం జనవరి 16(జనంసాక్షి)** ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన ఓగులవేన వర్షిత నూతనంగా వెలువడిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కానిస్టేబుల్ ఫలితాలలో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిది. గ్రామం నుండి సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన వర్షితను సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి శుభాకాంక్షలు శు క్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే ఆగకుండా పై స్థాయి ఉద్యోగాలకు కూడా ప్రయత్నం చేసి సాధించాలని వారిని ప్రోత్సహించారు. ఇంతటి పోటీలో కూడా నెగ్గి ఉద్యోగం సాధించిన అభ్యర్థిని కనిపెంచిన తల్లిదండ్రులను కూడా అభినందించారు.గ్రామీణ ప్రాంతం నుండి ఉద్యోగం సాధించి ముత్తారం మండల యువతి యువకులు స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదువుకొని పై స్థాయికి రావాలని ఉద్యోగాలు సాధించాలని కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన..

○ సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషించాలి.. ○ రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ట్రాఫిక్ నిబంధనలు తాము పాటించడంతో పాటు ఇతరులు కూడా అనుసరించేలా అవగాహన కల్పించడంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రదాన పాత్ర పోషించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. "ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్ " లో భాగంగా గోదావరి ఖని పోలీస్ ఆద్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక భాద్యతగా భావించి రోడ్డుప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తమ భద్రత , రక్షణ పట్ల స్వంత ఆలోచనను సమాజంలో గౌరవ స్థానినీ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు వివరిస్తే ప్రయోజనం ఉంటుందని అన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీస్ అధికారుల సమన్వయంతో నగర పాలక సంస్థ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు అందరూ కలిసి సమష్టిగా కృషి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు వెడల్పు తో పాటు అనేక కార్యక్రమాలు నగర పాలక సంస్థ చేపడుతున్నదని అన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహిస్తూ వారి సూచనలను కూడా అమలు చేస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత గురించి పోలీస్ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు నగర పాలక సంస్థ తీసుకుంటుందని అన్నారు. టైమ్ మేనేజ్ మెంట్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలు కొంత వరకు నివారించగలమని అన్నారు. ఈ మేరకు నగర పాలక సంస్థ సిబ్బందికి అవగాహన కూడా కల్పిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి డి సి పి . రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార కార్యక్రమనీ "ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్" ఉద్దేశ్యాన్ని అలాగే రోడ్డు ప్రమాద కుటుంబాల బాధితుల కష్టాలను వివరించారు. ట్రాఫిక్ ఎ సి పి . సి హెచ్ . శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వాహనం పై వెళుతున్నప్పుడు హెల్మెట్ ధరించి ఉండాలని అన్నారు. త్రాగి వాహనం నడపవద్దని అన్నారు . పద్దెనిమిది సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాఫిక్ సి ఐ ప్రవీణ్ మాట్లాడుతూ సత్వరంగా స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే ప్రభుత్వం నుండి నగదు పురస్కారం , బాధితుడికి ఒక లక్షా యాభయ్ వేల రూపాయల విలువైన వైద్య సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎ సి పి గజ్జి కృష్ణ , ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆర్ ఎం ఓ కృపా భాయ్ , గోదావరిఖని వన్ టౌన్ సి ఐ . ఇంద్రసేనా రెడ్డి , ట్రాన్స్ పోర్ట్ విభాగనీ అధికారి లింగయ్య , ఆర్ ఢ బి , ఆర్ టి సి , మున్సిపల్ తదితర ప్రభుత్వ సంస్థల అధికారులు , సిబ్బంది, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.






## పల్లె దవాఖాన తో ప్రజలకు మేలు

### సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు

**మంథని, (జనంసాక్షి) :**
పల్లె దవాఖాన గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో పల్లె దవాఖానను గ్రామ ఉప సర్పంచ్ అరెల్లి సుచిత-వరుణ్ తో కలిసి సర్పంచ్ ఆర్ల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు కు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కు సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి జైపాల్, ఎంఎల్ హెచ్ పీ శ్రావణి, ఏఎన్ ఎం శ్వేత, ఆశ వర్కర్లు, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, పెద్దపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య, ఆర్ల జ్ఞాని, జంజర్ల గట్టయ్య, జంజర్ల రాజు, తాటి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు, విజయ, ఎరుకల సురేష్, రావుల నాగేష్, సుదర్శన్, శివ కిషోర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నల్లనీటి పైప్‌లైన్ లీకేజీలపై సర్పంచ్ తక్షణ చర్యలు



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొద్ది రోజులుగా ఇంటింటికి వెళ్లే నల్లనీటి పైప్‌లైన్లలో లీకేజీలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్య తీవ్రతను గమనించిన వెంటనే అధికారులతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను హుటాహుటిన ప్రారంభించారు. లీకేజీల వల్ల నీటి నిల్వలు,దుర్వాసన,ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవడం గ్రామ పాలకవర్గం బాధ్యతగా భావిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. పైప్‌లైన్లను పునరుద్ధరించి సక్రమంగా నల్లనీటి ప్రవాహం కొనసాగేలా పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, 9వ వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్ కుమార్ లు మరమ్మత్తుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.




## కథలాపూర్ ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ముఖ్య అతిథి గా గురుదత్త ఏజెన్సీ రామ్ నారాయణ, సర్పంచి శేఖర్**

కథలాపూర్, జనవరి 16(జనం సాక్షి)
లయన్స్ క్లబ్ ఆఫ్ కథలాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి ఐ హాస్పిటల్ వారిచే ఈరోజు కథలాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గురుదత్త ఏజెన్సీ రామ్ నారాయణ మరియు కథలాపూర్ గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్ ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి మరియు క్లబ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి సెక్రటరీ జవిడి ప్రతాపరెడ్డి కోశాధికారి పిడుగు ప్రసాద్ మరియు మాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి రెక్కల సంజీవరెడ్డి తాళ్లపల్లి సతీష్ పిడుగు సంజీవరెడ్డి సభ్యులు జనార్దన్ రెడ్డి ధనుంజయ్ కిషన్ రెడ్డి సంతోష్ రెడ్డి ఎల్లాల ప్రతాపరెడ్డి శివ మరియు రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు 95 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా 36 మందికి ఆపరేషన్ నిమిత్తం సొంత వాహనంలో రేకుర్తి కరీంనగర్ ఐ హాస్పిటల్ కు పంపించడం జరిగినది.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



**ముస్తాబాద్ జనవరి 16 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం లోని బ్రహ్మం గారి గుడి ప్రాంగణంలో శుక్రవారం రోజున విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి మండలంలోని విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరై, సంఘ భవిష్యత్తు దిశను నిర్దేశించే నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఓరగంటి సత్యంచారి, ఉపాధ్యక్షులుగా దుంపటి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శిగా ఓరగంటి నరసింహాచారి, ప్రచార కార్యదర్శిగా సురోజుల నరేంద్ర చారి, గౌరవాధ్యక్షులుగా పోనుగంటి రఘువీర చారి, కోశాధికారిగా ఓంనగంటి బాలనర్సయ చారిలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు చింతోజ్ బాలయ్య, స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు చింతోజ్ కిషన్, అలాగే సిహెచ్ శ్రీనివాస్ చారి, సిహెచ్ సంతోష్ చారి పాల్గొని, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, విశ్వబ్రాహ్మణ సమాజ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా ప్రోత్సాహం, ఐక్యత బలోపేతం వంటి అంశాలపై నూతన కార్యవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు భాగస్వామిగా నిలవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఓరగంటి సత్యంచారి మాట్లాడుతూ, విశ్వబ్రాహ్మణ సమాజ గౌరవం, హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రతి సభ్యుడిని కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, ఉత్సాహభరితంగా ముగిసింది.

## రుద్రంగిలో పలు వార్డుల్లో ముగ్గుల పోటీలు

**రుద్రంగి జనవరి 16 (జనం సాక్షి)**
సంక్రాంతి పండుగ సందర్భంగా రుద్రంగి 14, 15 వార్డులలో ముగ్గల పోటీలు నిర్వహించారు. బహుమతులుగా భగవద్గీత అందజేశారు. సంక్రాంతి కనుమ సందర్భంగా గెంటే ప్రశాంత్ యాదవ్ చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యత రాబోయే తరం వారికి తెలియజేయాలని ఉద్దేశంతోనే ముగ్గల పోటీలు నిర్వహించడం జరిగిందని ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, చిన్నారులకు పండుగ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రథమ ,ద్వితీయ బహుమతులు అందజేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి భగవద్గీతను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో గెంటే ప్రశాంత్,చింతలపల్లి శీను, తలారి నర్సయ్య,ఉపేందర్, యువకులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యుడు




**జనం సాక్షి రాయికల్ :**
అల్లీపూర్ గ్రామానికి చెందిన మల్యాల బాలయ్య కు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో మెదడు మరియు నడుముకి సంబందించిన శస్త్ర చికిత్స జరుపుటకు, ఆర్థికంగా చికిత్స చేపించుకునే స్థోమత లేని కారణంగా 2,50,000(రెండు లక్షల యాభై వెయ్యిల రూపాయలు LOC రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఈ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు,చిన్నారులు.
- న్యాయ నిర్ణేతగా వసంత జ్యోతి హాస్పిటల్ డాక్టర్ వసంత జ్యోతి.
- బహుమతుల ప్రధానోత్సవం చేసిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్



**ఆర్మూర్, జనవరి 16 ( జనంసాక్షి):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిరాయత్ నగర్ కాలనీలో హనుమాన్ యూత్ సౌజన్యంతో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అలరించారు. సుమారు 103 మంది మహిళలు,యువతిలు పాల్గొనగా ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది.ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతగా వసంత జ్యోతి హాస్పిటల్ డాక్టర్ వసంత జ్యోతి హాజరైనారు. మొదటి మూడు ప్రధాన బహుమతులకు ఎంపిక చేయగా,కన్సోలేషన్ బహుమతులను గెలిచిన వారందరికీ అందించారు. ఈ సందర్భంగా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రికి రాజశేఖర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో ఫౌండేషన్ ముందుకు సాగుతుందని,రానున్న రోజుల్లో ప్రజా సేవకుడిగా పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్,నూకల శేఖర్, మానకొండ భాస్కర్,సడక్ ప్రమోద్,టైలర్ వినోద్,గడ్డం గోపి,కొండి రామచందర్,విట్టోబ శేఖర్, ఉప్లూర్ వెంకటి,క్రాంతి,సత్తన్న,హనుమాన్ యూత్ అధ్యక్షుడు అంబల్ల తిరుపతి,చౌకే లింగం,జిమ్మి రవి, తదితరులు పాల్గొన్నారు.



మండలంలోనివజ్జపల్లి గ్రామానికి చెందిన సోమరి శేఖర్ కు CRPF జాబ్ వచ్చినందుకు ఆరే క్షత్రియ యువకులు సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మానంలో పాల్గొన్న టువంటి వ్యక్తులు మహిపాల్ ఆనందరావు పాల్గొన్నారు.

సదా శివనగర్ జనంసాక్షి

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక



**జనంసాక్షి రాయికల్:** ఈ నెల 18 వ తేదీ నుండి అదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ జిల్లా పరిషత్. ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదుతున్న పోతుగంటి జశ్వంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ.కృష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఇటీవల మెట్పల్లి లో. జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్,60 మీటర్ల పరుగులో బ్రాంజ్ మెడల్ లు సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు.ఎంపికైన విద్యార్థిని గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్ ,వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అభినందించారు.



## ముగ్గుల పోటీల్లో విజేతకు బహుమతి అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** ఎన్టీపీసీలో ముగ్గుల పోటీలకు ఘనంగా ముగింపు ఇచ్చారు. ముఖ్య అతిథులుగా పుష్ప ఫెమ్ కేశవ, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. రామగుండం ఎన్టీపీసీలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి పుష్ప సినిమా ఫేమ్ కేశవ, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సంప్రదాయాలను కాపాడటంతో పాటు మహిళల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత మంథని సిఐ రాజు గౌడ్..

**ముత్తారం జనవరి 16(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఇన్స్పెక్టర్ రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం ముత్తారం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్,మండల అభివృద్ధి కార్యాలయం, బ్యాంక్, అధికారులు సిబ్బందికి రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం,డిఫెన్సివ్ డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు.రోడ్డు,ట్రాఫిక్ నిబంధ నలు తప్పకుండా పాటించినప్పుడే ప్రమాదాలు జరగవని అన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్,ఎంపీడీఓ సురేష్ ఏ ఎస్సై తోపాటు వివిధ శాఖల కార్యాలయల సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు**

**గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి**

**ముత్తారం జనవరి 16(జనంసాక్షి)** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ముత్తారం మండలం హరిపురం గ్రామంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలను బోడ వనిత మైథిలి రిసా దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ప్రజలను ఆకర్షించే విధంగా చక్కటి ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మెంగని సమత తిరుపతి చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన భగవద్గీత తోపాటు నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించిన బోడ వనిత మైథిలి రిసా దంపతులు ప్రత్యేకంగా అభినందించారు.గ్రామంలో మొదటి సరిగా ముగ్గుల పోటీలను నిర్వహించడం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమని అన్నారు.ముగ్గులు వేసిన మహిళలకు,గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు.అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీ నిర్వహించిన దంపతులకు గ్రామ సర్పంచ్ శాలువలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఎగుర్ల జ్యోతి,ఏజ్జ లత తిరుపతి,అడ్డూరి మోహన్, చెనవేన సాయి కుమార్ తోపాటు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీజేపీ విచ్ఛిన్నకర రాజకీయాలను అడ్డుకోవాలి

- సీపీఐకి వందేళ్ల ప్రస్థానం ఘనమైన చరిత్ర
- ఈ నెల 18న జరిగే ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి
- సీపీఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి



**హుజురాబాద్, జనవరి 15 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగాన్ని మార్చి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఐక్యంగా అడ్డుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

?బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హక్కుల కోసం పోరాడే వారిని, నీతి నిజాయితీ గల వ్యక్తులను 'అర్బన్ నక్సలైట్లు' పేరుతో అక్రమంగా జైళ్లలో పెడుతోందని ఆయన విమర్శించారు. 2014లో ఇచ్చిన హామీలైన రూ.15 లక్షల నగదు జమ, రైతు ఆదాయం రెట్టింపు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదని ధ్వజమెత్తారు. కేవలం మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారాన్ని కాపాడుకుంటున్నారని ఆరోపించారు.??1925లో ఆవిర్భవించిన సీపీఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 4,500 మంది ప్రాణత్యాగంతో 3,000 గ్రామాలకు విముక్తి కల్పించిన చరిత్ర సీపీఐదని అన్నారు.10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఈ పార్టీకి దక్కుతుందన్నారు. నాగార్జున సాగర్, శ్రీరామ్ సాగర్, సీతారామ వంటి ప్రాజెక్టుల సాధనలో సిపిఐ అలుపెరగని పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు.

**ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి**

సీపీఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సీపీఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉండి, కొత్త రాజకీయ శక్తులతో కలిసి పనిచేయడం దేశ భవిష్యత్తుకు శుభపరిణామమని ఆయన అన్నారు.?ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంది రవీందర్ రెడ్డి, హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు గరిగ రాములు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, నాయకులు రోషిత్, అనిల్, అఖిల్, సంధ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

## జర్నలిస్టు సంఘాల జేఏసి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్కు వినతి పత్రం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని ఎన్టీవీ 'కార్యాలయం పై జరిగిన దాడి, జర్నలిస్టుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ కామారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ మధు మోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుం 'దృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రజలకు వార్తలను చేరవేసే క్రమంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తారని, అలాంటి వారిపై దాడులు చేయడం వారి మనోధైర్యాన్ని దెబ్బ తీయడమేనని పేర్కొన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి పోలీసులు కార్యాలయంలోకి వెళ్లి అరెస్టు చేయడం సరికాదన్నారు. చట్ట పరంగా ముందుకు వెళ్లాలి తప్ప జర్నలిస్టులపై ఇలాంటి అణిచివేతను జర్నలిస్టు సంఘాలు ఖండిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని వారు కోరారు. ?ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే, ఐజేయు, టీఇఎంజేయు, టిడబ్ల్యూజేఎఫ్, టి ఎస్ యు జె, మరియు వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎన్టీవీ విలేకరుల అరెస్టులను ఖండిస్తూ ధర్నా టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి)**
ఎన్టీవీ విలేకరుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్టీవీ విలేకరులు నిర్వహించిన నిరసన ధర్నాకు టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొంది. ఎన్టీవీ విలేకరులు టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు, సభ్యులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఎన్టీవీ విలేకరులకు మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల అరెస్టులను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టి దొరకని హరీష్ రావు రాజకీయ లబ్ది కోసమే నీ డ్రామాలు

### నారెడ్డి మోహన్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి)**



అగ్గిపెట్టి దొరకని హరీష్ రావు, రాజకీయ లబ్ధి కోసమే నీ డ్రామాలు అని శవాలపై రాజకీయం చేసి, కోట్లకు పరిగెత్తారని, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ పోసుకొని, అగ్గిపెట్టె దొరకలేదని ఆనాడు ఆడిన నాటకాన్ని ప్రజలు మర్చిపోలేదని, మీ రాజకీయ లబ్ధి కోసం మీ డ్రామాలను ఆపాలని, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం జిల్లాల తగ్గింపుపై ప్రభుత్వం లాభనష్టాలపై, ప్రజల ఆకాంక్ష మేరకు, అనవసర జిల్లాలైన, మీ రాజకీయ లబ్దికోసం ఏర్పాటు చేసుకున్న అనవసరపు జిల్లాలను తొలగించడానికి రాజకీయ, ప్రజా ఆమోదం మేరకు తగ్గించడానికి ప్రభుత్వం ప్రకటన చేస్తే, తెలంగాణ అగ్గిగుండం అవుతుందని తెలంగాణ యువతను రెచ్చగొట్టి, వారి త్యాగాల పై ఇప్పటికే 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని కుటుంబ పాలనతో కోట్లాది రూపాయలు కొల్లగొట్టి, మరోసారి రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్న మీకు, ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారు. ఏదైనా ఉంటే ప్రజాపక్షాన ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ, ప్రజా ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించ వలసింది పోయి, యువతను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నావని ఆరోపించారు.

## వాలీబాల్ పోటీలు నిర్వహించిన సర్పంచ్ దొర్లి సంగారావు

**సదా శివనగర్ జనవరి 16( జనంసాక్షి)**
మండలంలోని తుక్కు జి వాడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు లో నాలుగు టీములు బలపడగా రెండు టీంలు విజేత అయినాయి. విజేత అయిన టీమ్లకు సర్పంచ్ దొడ్లే సంగారావు,ఉప సర్పంచ్ జేరిపోతుల రాజయ్య, బహుమతులు ప్రధానం చేసినారు.మొదటి టీం విజేత గణేష్ నాకు బహుమతి ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో యువకులు అలాగే సర్పంచ్ దొడ్లే సంగారావు ఉపసర్పంచ్ జెర్రిపోతుల రాజయ్య వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.





సురక్షితంగా గమ్యాన్ని చేరండి పాత బస్టాండ్‌లో

## అరైవ్ అలైవ్ కార్యక్రమ నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి)**
కామారెడ్డిలోని పాత బస్టాండ్ లో శుక్రవారం సురక్షితంగా గమ్యాన్ని చేరండి ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్.ఎం.రాజేష్ చంద్ర ఆదేశాలతో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు నాలుగు చక్రాల వాహనంలో ప్రయాణించేటప్పుడు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించడం.. మద్యం సేవించి వాహనం నడపవద్దంటూ,ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సురక్షత ప్రయాణం చేసి గమ్యం చేరాలని ఒక్కసారి ఆక్సిడెంట్ జరిగితే మన కుటుంబం పెద్దదిక్కును కోల్పోతుంది అని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్. రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి. ప్రభాకర్.మాటలు పాటలు ద్వారా కార్యక్రమం నిర్వహించారు.

## బాన్సువాడకు చెందిన వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరిక




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డుకి చెందిన 10 మంది యువకులు కేంద్రంలోని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై, బీజేపీ సిద్ధాంతాలు నచ్చి శుక్రవారం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు చేతుల మీదుగా బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ కండువా కప్పుకొని బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది.

## నేడు మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు

భీంగల్ మున్సిపాలిటీకి సంబంధించిన వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 10.00 గంటలకు డ్రా నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా ఆర్మూర్ మున్సిపాలిటీ వార్డుల ఖరారుకై ఉదయం 10.15 గంటలకు, బోధన్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 10.30 గంటలకు, నిజామాబాద్ నగర పాలక సంస్థ డివిజన్లలో మహిళా రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 11.00 గంటలకు డ్రా ప్రక్రియ కొనసాగుతుందని సూచించారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

## రోడ్ సేఫ్టీ కార్యక్రమ నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనం సాక్షి)**
శుక్రవారం మధ్యాహ్నం కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ గురించి అరేయ్ అండ్ అలైవ్ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ మధు మోహన్ రాగా, కామారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షుడు రవీందర్ మరియు టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి తో పాటు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని అధికారులు మరియు సిబ్బంది ఉన్నారు. కళాబృందం వారు వారి పాటలతో అందరినీ అలరించి అందరికీ అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించటం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రంజిత్ ఏర్పాటు చేయగా, సి.ఐ రామన్ ముందుండి నడిపించటం జరిగింది.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి16 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని స్కూల్ తండాకు చెందిన సలావత్ లీల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది సలవదు లీలా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ 20 వేల చెక్కును అందజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ చింతకింది లతా శ్రీనివాస్ ఉప సర్పంచ్ మద్దికుంట దయానంద్, కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, కామెల్ల నరేందర్, , రవి నాయక్, సంతోష్ నాయక్, తిరుపతి నాయక్, విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ అంబేద్కర్ పార్కు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్..



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రక్కన మెడికల్ కాలేజికి వెళ్ళు దారిలో ఉన్న సింగరేణికి సంబంధించిన 4.50 ఎకరాల ఖాలి స్థలంలో నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ నిర్మాణ పనుల కొరకు రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం.. ఇక్కడ ఉన్న ఖాళి స్థలంలో మట్టి నింపే కార్యక్రమం పార్క్ కొరకు ప్రహరి గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రక్కన మెడికల్ కాలేజికి వెళ్ళు దారిలో ఉన్న సింగరేణికి సంబంధించిన 4.50 ఎకరాల ఖాలి స్థలంలో రూ.లు 86 లక్షలతో నూతన పార్క్ కొరకు ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడ ఉన్న ఖాళి స్థలములో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి ఇందులో దూర ప్రాంత ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు ఈ పార్కు తొందరలోనే పనులు పూర్తీ చేసి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఒక మంచి పార్కు నిర్మించలానే ఉద్దేశ్యంతో దీనిని తొందరలోనే పూర్తవుతుందని తెలిపారు. ఆలాగే గత రెండు సంవత్సరాల కాల వ్యవధిలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రాన్ని రైసింగ్ తెలంగాణ గా ముందుకు వెళ్తూ ఈ రాష్ట్రాన్ని భారతదేశం లో ఉన్న రాష్ట్రాలతో కాదు హైదరాబాద్ నగరాన్ని ఇతర దేశాలతో సమానంగా సింగపూర్ యూరోప్ లాంటి కంట్రీ లో ఉన్న దేశాలకు సమానంగా చెయ్యాలి అని సంకల్పం, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులు చిన్నవ్వుతో చూడాలని సంకల్పం, కార్మిక క్షేత్రంలో కార్మికులను వారికీ ఏ కష్టం రాకుండా ఇ రాష్ట్రం లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలో పని చేస్తున్న వారికి సహకరిస్తూ అదే మాదిరిగా తెలంగాణ మొత్తం కూడా ఎక్కడికి అయినా రెండు మూడు గంటల్లో చేరే విధంగా రోడ్ మ్యాప్ చేస్తూ అన్ని నగరాలను బాగుంది చెయ్యాలనే సంకల్పం లో ముందుకు వెళు తున్నారని తెలిపారు. ఆర్. జి.1 జియం లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంచార్జ్ యస్. ఓ. టు జియం యల్ రమేష్ ఎఐటియుసి యూనియన్ నాయకురాలు పద్మ, కాంగ్రేస్ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, బొంతల రాజెష్, ఎజియం వర్క్ షాఫ్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వర ప్రసాద్, , పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సింగరేణి శ్రీను (పొలసాని శ్రీనివాస్), కమ్యునికేషన్ సెల్ అధికారి హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, మరియు సింగరేణి అధికారులు కుమార స్వామి, సాంబశివరావు, వీరారెడ్డి సెక్యురిటి సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

జరుతున్న అభివృద్ధి కార్యక్రమాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఐటీఐ కళాశాలలో వాకింగ్ చేసే ప్రజలు మమ్మళి సంప్రదించగా వారి కోరిక మేరకు రూ. 91 లక్షలతో నూతన వాకింగ్ ట్రాక్ లైట్లతో పాటు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం సుందరంగా మారుతుందని ప్రజలందరూ అభివృద్ధిని గమనిస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో, మహిళా పోలీస్ స్టేషన్లో, ఐటీఐ కళాశాలలో స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రోజున శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి పట్టణాన్ని సిద్ధం సుందరంగా మారుస్తున్నారని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎ.ఈ, ఐటీఐ కళాశాల ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పూసాలలో ముగ్గుల పోటీ బిజెపిలోకి భారీ చేరికలు

**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూ సాల 14వ వార్డ్ లో బిజెపి నేత మేకల అమల కిరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యములో పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన, జిల్లా కార్యవర్గ సభ్యులు వేగోలం శ్రీనివాస్ గౌడ్ పరిశీలనలో, మహిళా సోదరీమణులకు ముగ్గుల పోటీ బిజెపిలో చేరికల,కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి హాజరయ్యారు.మేకల అమల కిరణ్ కుమార్ యాదవ్ తో పాటు అధిక సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన పలువురు మాజీ డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు,యువకులు మేకల రాజయ్య యాదవ్, నల్ల ప్రసాద్ నేత, మేకల సంతోష్ యాదవ్, అగండ్ల శంకర్, అగండ్ల శ్రీను, నల్ల సాయి, మేకల రాజ్ కుమార్, పిట్టల శ్రీధర్, కమ్మరి సాయి కుమార్, వల్సా కిరణ్,బండి సంపత్,బేజ్జంకి ఒదేలు యాదవ్, మేకల విష్ణు, చింతల కార్తిక్ తదితరులులతో పాటు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో,మేకల కిరణ్ యాదవ్ సమక్షంలో అధికారికంగా బిజెపి కండువా కప్పి బిజెపి పార్టీలోకి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మకర సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ,హిందువులు ఐక్యంగా ఉండాలని కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వలో బిజెపి అన్ని రాష్ట్రాలలో బలపడుతుంది. రాబోయే మున్సిపాల్ ఎన్నికలలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు అధిక స్థానాలు గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో పూసాల మాజీ సర్పంచ్ లంక శంకర్,జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్,నాగుల మల్యాల తిరుపతి, జిల్లా మన్కిబాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, వాణిజ్య సేల్ కన్వీనర్ ఎల్లంకి రాజు,సోషల్ మీడియా కన్వీనర్ వెంకట కృష్ణ,జిల్లా ఎస్టి మోర్చా అరుణ్ రంజా,పట్టణ నాయకులు పల్లె తిరుపతి, ఎనగందుల సతీష్,కందునూరి కుమార్,గుడ్ల వెంకటేష్,మెండ శంకరయ్య,చిట్టవేణి సదయ్య,శేఖర్ మాస్టర్, వల్స సాయికిరణ్,కంకణాల సతీష్,ఈశ్వర్, దేశెట్టి శ్రీకాంత్,గట్టు రాము, శేషివర్ధన్ తో పాటు అధిక సంఖ్యలో మహిళలు అభిమానులు పాల్గొన్నారు.



# మిత్రుడికి 2007-08 బ్యాచ్ పూర్వ విద్యార్థుల,25 వేల ఆర్థిక సహాయం

**ఎలిగేడు,జనవరి 16 (జనంసాక్షి) :** మండలం లోని, దూలికట్ట గ్రామనికి చెందిన రేవెల్లి సంపత్ 16సంవత్సరాల క్రితం కూలి పని చేస్తూ ప్రమాదానికి గురి అయ్యారు.సంపత్ కు నడుము భాగంలో బలమైన గాయం తగడం వలన నడుము నుండి కాళ్ళు పూర్తిగా పనిచేయడం లేదు.అప్పటి నుండి వీల్ చైర్ కె పరిమితం కావడంతో, శుక్రవారం,సంపత్ మిత్రలు 2007-08బ్యాచ్ పూర్వ విద్యార్థులు25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. సంపత్ కు భవిష్యత్తులో ఏ ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని తెలిపారు.



# ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

## ○ పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**పెద్దపల్లి,జనవరి 16(జనంసాక్షి) :** ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్య స్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించన అరివ్.అలివ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, శుక్రవారం పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి అని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీసీపీ వివరించారు.అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అరివ్ అలివ్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డీసీపీ పిలుపు నిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ, జి. కృష్ణ, మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సీఐ, కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ,బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ , జె. లక్ష్మణ్ రావు లు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెలు సాంప్రదాయాలకు పద్ధతులకుపుట్టినిల్లు

### సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్



**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** పల్లెలు సాంప్రదాయాలకు పద్ధతులకు పుట్టినిల్లని, ఐక్యతతో పాటు పోటీ తత్వం ప్రతి మనిషిలో ఉండాల్సిన ముఖ్య లక్షణాలని సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీ 9వ వార్డులో వార్డు సభ్యులు కల్లెపల్లి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి. ఎస్ఐ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలు ప్రకృతి,సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు కేవలం పోటీ భావనకే కాకుండా సామాజిక ఐక్యతను చాటే కార్యక్రమాలని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల్లో మహిళలు, యువత భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. సంక్రాంతి సందర్భంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మొత్తం 22 మంది మహిళలు పాల్గొనగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని న్యాయనిర్ణేతలు ఎంపిక చేసి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులు సన్మార్గంలో నడవాలని,గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.యువత భవిష్యత్తును నాశనం చేసే అలవాట్లపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మండల రమేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్,ఎలిగేటి సదానందం,గాలిపల్లి రాజమల్లు, కల్లెపెల్లి మహేందర్,కల్లెపెల్లి దేవేందర్, పూసల కిషోర్, వడ్లూరి మహేష్, కల్లెపెల్లి సాయి,బొబ్బిడాల భరత్, మనోజ్,అరవింద్, వినోద్,ప్రతాప్, స్వామి నంబయ్య, రవి, వీరయ్య, అనిల్, దుర్గరాజు,రాములు తదితరులతో పాటు అంబేద్కర్ కాలనీ పెద్దలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వేసవిలో లో వోల్టేజ్ సమస్య లేకుండా

# ముందస్తు చర్యలు

### ఎస్ ఈ గంగాధర్!!



**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచుతున్నట్లు ఎస్ ఈ,గంగాధర్ తెలిపారు.శుక్రవారం మున్సిపల్ పరిధిలోని యాదవ నగర్ లో వోల్టేజ్ సమస్యను గుర్తించి ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని 160 కి పెంచారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ గంగాధర్,డీఈ ఈ రాజ బ్రహ్మాచారి,ఏ డి ఈ రామస్వామి, కిషోర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం ఇప్పటివరకు 5 అదనపు సామర్థ్యం గల 160 కెవిఏడిటిఆర్, అమర్చినట్లు వారు తెలిపారు.

# బండ నీలమ్మ కొమురయ్య స్మారకార్థం గట్టెపల్లిలో క్రికెట్ పోటీలు

### - హాజరై బహుమతులు అందజేసిన ఎస్సై చంద్రకుమార్



**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని గట్టెపల్లి గ్రామంలో బండ నీలమ్మ కొమురయ్య స్మారకార్థం కుమారుడు బండ రవీందర్ పుష్పలత ఆధ్వర్యంలో గ్రామస్థాయి లెవెల్ సీజన్ 2 క్రికెట్ క్రీడలు ఘనంగా నిర్వహించారు. క్రీడలకు ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని గెలుపే లక్ష్యంగా దూసుకుపోవాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, యువత క్రీడలపై ఆసక్తి కనపర్చాలని, చదువులోనూ రాణించాలని, అప్పుడే యువతకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఉంటుందని ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు ఎస్ఐ చంద్రకుమార్ ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. సర్పంచ్ గుండేటి దేవేందర్ మాట్లాడుతూ బండ రవీందర్ పుష్పలత క్రికెట్ క్రీడలను ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. యువత క్రీడారంగంలో రాణించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని సర్పంచ్ గుండేటి దేవేందర్ స్పష్టం చేశారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు పొందుతారని ఉన్నత స్థానంలో ఉంటారని సర్పంచ్ గుండేటి దేవేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేణుక శ్రీనివాస్, వార్డు సభ్యులు రమేష్ రజిత రమాకాంత్ మమత లక్ష్మణ్ శ్రావణ్ సంతోష్ తో పాటు మాజీ సర్పంచ్ నల్లవె ల్లి రాజమౌళి నేషనల్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు బండ శ్రావణ్ కుమార్ రాజశేఖర్ సందీప్ అంజాద్ రవీందర్ తోపాటు, నిర్వాహకులు బండ రవీందర్ పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ.మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఎలిగేడు,జనవరి 16(జనంసాక్షి) :** మండలం లోని,లాలపల్లి గ్రామంలో శ్రీ.మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం, నాగవెల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణారావు ను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### యూఏఈ లో పద్మశాలి కుటుంబాల సంక్రాంతి వేడుకలు.లవ్ లేక్ దుబాయిలో ఘనంగా నిర్వహణ



**సుల్తానాబాద్,జనవరి 16(జనంసాక్షి) :** యూఏఈ లోపద్మశాలి కుటుంబాలు, లవ్ లేక్, దుబాయిలో సంక్రాంతి వేడుకలను అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో 145 మందికి పైగా సభ్యులు పాల్గొనడంతో పండుగ వాతావరణం సాంస్కృతిక వైభవంతో వెల్లివిరిసింది.కార్యక్రమంలో జంటల ఆటలు, మహిళల ఆటలు, పిల్లల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా నిర్వహించిన పిల్లల భోగి పళ్లు కార్యక్రమం తెలుగు సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతూ, అందరి మన్ననలు పొందింది. చిన్నారులు పాల్గొన్న పోస్టర్ మేకింగ్ కార్యక్రమం సంక్రాంతి పండుగ సారాన్ని సృజనాత్మకంగా ప్రతిబింబించింది. వేడుకలకు మరింత ప్రత్యేకతను చేకూర్చుతూ ఏటీఎం,రెస్టారెంట్, అబుదాబి అందించిన సాంప్రదాయ తెలుగు వంటకాలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి.నిర్వహించిన హౌజీ ఆట అందరినీ ఉత్సాహంగా పాల్గొనేటట్లు చేసి వేడుకల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి సహ కారం అందిం చిన స్పాన్సర్ల ను సత్కరిం చడం, సీని యర్ సిటి జన్లను గౌరవిం చడం జరిగింది. వివిధ పోటీల్లో విజయం సాధిం చిన వారికి బహుమతులు అందజేశారు.తక్కువ సమయంలోనే వేడుకలను సమర్థవంతంగా నిర్వహించినందుకు హోస్ట్ పవన్ ని నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన స్వచ్ఛంద సేవకులు ప్రశంసలకు పాత్రులయ్యారు. ముఖ్యంగా అశోక్ అన్న, లక్ష్మీనారాయణ అన్న నిర్వాహక బృందానికి వెన్నెముకలా నిలిచారు.అలాగే జగదీష్, సురేష్, సందీప్, రాజేష్, శ్రీనివాస్, నాగేంద్ర, జన,సతీష్,నరేందర్, ఉమేష్,శిరీష్,కపిల్ల సహకారం విశేషంగా నిలిచింది. అంతేకాకుండా,ఈ వేడుకల సందర్భంగా యూఏఈ పద్మశాలి గ్రూప్ స్థాపక సభ్యులు సదానంద్ అన్న,సుధాకర్ ని కలుసుకోవడం నిర్వాహక బృందానికి మరింత ఉత్సాహాన్ని అందించింది.మొత్తంగా, ఈ సంక్రాంతి వేడుకలు సామాజిక ఐక్యతను, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిశాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

### పోలింగ్ స్టేషన్లో వారిగా ఓటర్ తుది జాబితా ప్రచురణ చేసిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



**సుల్తానాబాద్,జనవరి 16 (జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులకు గాను 30 పోలింగ్ స్టేషన్ల తుది ఓటర్ల జాబితాను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మున్సిపల్ సిబ్బందితో కలిసి, మున్సిపల్ కార్యాలయ ఆవరణ ముందు ప్రచురించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్కు 750 ఓటర్లు తగ్గకుండా ఉంటాయన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి, ఓటర్లకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఓటర్లందరూ ఓటును సద్వినియోగం చేసే విధంగా అన్ని ఏర్పాట్లు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు మేనేజర్ అలీముద్దీన్ ఏ ఈ రాజ్ కుమార్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.